01ATP11F_01ATP11F.qxd 11-09-2024 PM 10:48 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 12 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

# భద్రత లేని బడి..!

- నిర్లక్ష్యపు నీడలో విద్యాబోధన
- తాత్కాలిక రేకుల షెడ్డులో తరగతి గదులు
- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం
- నిద్రావస్థలో విద్యాశాఖ అధికారులు



రేకుల షెడ్డులో తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

**గుంతకల్లు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న లక్ష్యంతో పేద, మధ్యతరగతి అన్న తేడా లేకుండా తల్లిదండ్రులు ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతుంటారు. ప్రభుత్వ పాఠశాలల్లో కన్నా మెరుగైన విద్యాబోధన వుంటుందన్న ఆశతో ఎంతో వ్యయ ప్రయాసలు ఓర్చి కార్పోరేట్ పాఠశాలల్లో పిల్లలను చదివిస్తుంటారు. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న కొంత మంది ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా పాఠశాలలను నిర్వహిస్తున్నారు. వీటికి తోడు విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపిస్తుండడంతో యాజమాన్యాలు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా తయారయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా పట్టణంలోని సిద్దేశ్వరనగర్‌లో శ్రీవిశ్వ విజ్ఞాన్ పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఇందులో యుకెజి నుండి 7వ తరగతి వరకు దాదాపు 48 మంది నుండి 60 మంది విద్యార్థులు వున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. అయితే ఇక్కడ భవనంపై తాత్కాలిక రేకుల షెడ్డు ఏర్పాటు చేసి ఇందులో తరగతి గదులను విభజించి అరకొర విద్యాబోధన అందిస్తున్నట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం పాఠశాల భవనం లేకపోగా మౌళిక వసతులు కూడా అంతంతమాత్రమే. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఈదురు గాలులు వీస్తున్నాయి, పొరపాటున రేకుల షెడ్డు గాలికి ఎగిరి విద్యార్థులపై పడితే ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా వుంది. అలాగే కూర్చోవడానికి సరైన బల్లలు కూడా లేవు. పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో పాఠశాలను అలాగే నడుపుతూ వస్తున్నారు. విద్యార్థులకు విద్యతో పాటు యాజమాన్యం తరగతి గదుల భద్రత, మౌళిక వసతులు చూసుకోవాలి. ఇది ఏమి పట్టించుకోకుండా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వేలకు వేలు ఫీజులు మాత్రం దండుకుంటున్నట్లు బహిరంగ విమర్శలు వున్నాయి.

ఇదిలా వుండగా గత సంవత్సరం సెప్టెంబర్ 22వతేదీన పాత గుంతకల్లులోని శ్రీవిద్య పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న శ్రీవిద్య అనే బాలిక తన పుట్టినరోజు నాడే పాఠశాల చుట్టూ పాతిన బండ మీదపడి మృతి చెందిన ఘటన అప్పట్లో కలకలం రేపి బాలిక తల్లిదండ్రులను కృంగదీసేలా చేసింది. అయితే అధికారులు మాత్రం అప్పటికప్పుడు పలు పాఠశాలలను తూతూ మంత్రంగా తనిఖీలు చేసి వదిలేశారు. పర్యవేక్షణలో భాగంగా ప్రతి పాఠశాలలో ప్రభుత్వ నియమ నిబంధనలు సక్రమంగా వుండేలా చూడాల్సిన అధికారులు పలు రకాల రాజకీయ ఇతరత్రా ఒత్తిళ్ల కారణంగా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వున్నాయి. దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. అలాగే ప్రమాదవశాత్తు జరగరాని ఘటనలు ఏవైనా జరిగితే తల్లిదండ్రుల శోకాన్ని తీర్చేవారు మాత్రం వుండరు. ఇప్పటికైనా అధికారులు నిద్రావస్త వీడి ప్రైవేటు పాఠశాలల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్దంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పలువురు కోరుతున్నారు.

# కొమ్ము కాస్తూ..తప్పు దాస్తూ..!

- దోషులని తేలినా చర్యల్లో జాప్యమెందుకో..!
- ఐసీడీఎస్ పీడీ నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు


తాడిపత్రిలోని సీడీపీవో కార్యాలయం

**తాడిపత్రి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**

తాడిపత్రి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో చోటు చేసుకున్న అక్రమాలపై వెల్లువెత్తిన ఫిర్యాదుల్లో వాస్తవాలు బయటపడినా సంబంధిత ఉన్నతాధికారులు చోద్యం చూస్తుండటంపై పలు ఆనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాడిపత్రి ప్రాజెక్టు పరిధిలోని కొందరు అంగన్‌వాడీ కార్యకర్తలు బాధ్యతలు చేపట్టినప్పుడు సమర్పించిన ధృవీకరణ పత్రాలు, ఆ తర్వాత సమర్పించిన పదో తరగతి సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) ధృవీకరణ పత్రాల్లోనూ పుట్టిన తేదీల్లో చాలా ఏళ్లు తేడాలున్నాయనే ఫిర్యాదులు వ్యక్తమయ్యాయి. ఈ ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేపట్టిన తాడిపత్రి ప్రాజెక్టు అధికారి తప్పుడు వయసు ధృవీకరణ ద్వారా ఇద్దరు కార్యకర్తలు ఉద్యోగం పొంది ప్రభుత్వాన్ని మోసం చేసిన మాట వాస్తవమేనని ధృవీకరించారు. ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించినా వారిపై చర్యలు తీసుకోవడంలో ఐసీడీఎస్ ఉన్నతాధికారులు తీవ్ర జాప్యం చేస్తుండటం పట్ల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**మూడు సార్లు ఫిర్యాదు చేస్తే కాని స్పందించలేదు..!**

తాడిపత్రి ప్రాజెక్టు పరిధిలోని ఎరుకల కాలనీ, గన్నెవారిపల్లె-1 కాలనీల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు వయసు ధృవీకరణ పత్రాల సమర్పణలో అవకతవలకు పాల్పడ్డారని తాడిపత్రి సమీపంలోని తాతగారిపల్లెకు చెందిన అశ్వర్థ నాయుడు మూడు సార్లు ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ఫిర్యాదు చేశాడు. ఆగస్టు 5, 12, 19 తేదీల్లో ఆయన ఫిర్యాదు చేయగా 20వ తేదీన ఐసీడీఎస్ పీడీ ఆ ఫిర్యాదుపై స్పందించారు. అశ్వర్థనాయుడి ఫిర్యాదుపై విచారణ చేపట్టిన తాడిపత్రి సీడీపీవో సాజిదా బేగం సెప్టెంబరు 2న తన విచారణ నివేదికను పీడీకి సమర్పించారు. పుట్టిన తేదీల్లో వ్యత్యాసాల గురించి సీడీపీవో వీరిద్దరినీ విచారించగా నాకు తెలియకుండా ఎవరో మార్చారని ఒకరు, విద్యార్హత, వయసుకు సంబంధించిన ధృవీకరణలు ఇవ్వమంటే చెదలు పట్టిపోయాయని మరొకరు పొంతనలేని సమాధానాల్విడం జరిగిందని సమాచారం. తాను సమర్పించిన నివేదికలో ఎరుకల కాలనీకి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త నాగేశ్వరమ్మ, గన్నెవారిపల్లి-1 కాలనీకి చెందిన ప్రేమలతలు తమ పుట్టిన తేదీని మార్చుకొని ఉద్యోగంలో ఉంటూ ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చి మోసగిస్తున్నట్లు సీడీపీవో వివరించారు. సీడీపీవో నివేదిక సమర్పించి వారం రోజులు అవుతున్నా అక్రమాలకు పాల్పడిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఫిర్యాదుదారుడు పీడీని సంప్రదించాడు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ జిల్లాలో ఇలాంటి వారు ఇంకా చాలామందే ఉన్నారు. వారందరినీ కూడా విచారించి వారితో పాటు వీరిద్దరిపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు ఫిర్యాదు దారుడు అశ్వర్థ నాయుడు అసహనం వ్యక్తం చేస్తున్నాడు. దీంతో ఆయన నాలుగోసారి ప్రజాసమస్యల పరిష్కార వేదికను ఎక్కారు. అయినప్పటికీ విచారణ నివేదిక అంది 10 రోజులు పూర్తయినా తప్పు చేసినవారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. తప్పు చేసినవారికి కొమ్ము కాస్తూ ఉన్నతాధికారులు కూడా తప్పులు దాస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**కదిపితే తప్పుల కథలే..!**

తాడిపత్రి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో వయసు ధృవీకరణ, విద్యార్హత ధృవీకరణ పత్రాల విచారణాంశం లోతుగా పరిశీలిస్తే పెద్ద ఎత్తున తప్పుల కథలు ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు యూనియన్ నాయకుల మధ్యన తలెత్తిన వివాదం ఈ అవకతవకలనే తేనెత్తుట్టెను కదిపింది. 2015కు పూర్వం ఉద్యోగం పొందిన ప్రాజెక్టు పరిధిలోని కార్యకర్తలు, ఆయాల ధృవీకరణ పత్రాలను పరిశీలిస్తే మరిన్ని అవకతవకలు బయటపడే అవకాశాలు మెండుగా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు ఏ మేరకు తమ విచారణను నిజాయితీ నిర్వహిస్తారో, అక్రమాలకు పాల్పడినవారిపై ఏ స్థాయిలో చర్యలు తీసుకుంటారోనని నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర

- సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న మండపం వద్దప్రత్యేక పూజలు
- అనంతరం శోభాయాత్ర ప్రారంభం.. వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- గణేష్ ఉత్సవ కమిటీ వారిని అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి





వినాయక నిమజ్జన శోభాయాత్రలో ఎమ్మెల్యే పాల్గొన్న దృశ్యాలు

**అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగిన వినాయక నిమజ్జన శోభాయాత్రలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహజంచి, నిమజ్జన యాత్రను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులు పాల్గొన్నారు. ఈ శోభాయాత్రను వీక్షించేందుకు భారీ స్థాయిలో జనం తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవ కమిటీ వారు 42 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తుండటం గొప్ప విషయమన్నారు. వినాయకుని మహత్యం, విశిష్టలతోపాటు పురాన ఇతిహాసాలను ప్రజలకు తెలియజేసేలా ప్రతి ఏటా భిన్నమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో వీరు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మరోవైపు నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలన్నారు. పోలీసు వారి నిబంధనలు పాటిస్తూ ఊరేగింపులో పాల్గొనాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగారామ్, మాజీ మేయర్ స్వరూప, బిజెపి జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి లలిత్‌కుమార్, వినాయక ఉత్సవ కమిటీ నాయకులు పరుచూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఉండి ఉంటే .. జల సమాధులు చూడాల్సి వచ్చేది

- ఆయన చేసిన తప్పిదం వల్లే ఇంతటి విపత్తు
- వరద సహాయ కార్యక్రమంలో పరిటాల సునీత, ఆలపాటి రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలు
- గుంటూరు జిల్లా కొల్లిపర మండలం లంక గ్రామాల్లో సునీత, ఆలపాటి పర్యటన
- ముఖ్యమంత్రిచంద్రబాబు ఒక సైనికుడిలా పని చేస్తున్నారు


పంటలను పరిశీలిస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

**అనంతపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**

ప్రస్తుతం విజయవాడ, గుంటూరు జిల్లాల్లో సంభవించిన విపత్తు సమయంలో జగన్ ముఖ్యంతిగా ఉండి ఉంటే జల సమాధులు చూడాల్సి వచ్చేదని మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మాజీమ ంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం కొల్లిపర మండలంలోని లంక గ్రామాల పరిధజలో వారు బుధవారం పర్యటించారు. తీవ్ర వరదలలో మునిగిన కంద, పసుపు, అరటి, మొక్కజొనన పంట పొలాలను వారు పరిశీలించారు. రైతులు ఎన్ని ఎకరాల్లో పంటలు వేశారు. ఎంత మేర నష్టం వచ్చిందన్న రానిపై ఆరా తీశారు. లక్షల రూపాయలు పెట్టి సాగు చేసిన పంటలు నీట మునిగాయిన కనీసం ఒక్క రూపాయి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు కన్నీరు పెట్టుకున్నారు. రైతులను పరిటాల సునీత, ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఓదారుస్తూ ప్రభుత్వం కచ్చితంగా పరిహారం ఇస్తుందని ధైర్యాన్ని ఇచ్చారు. మరోవైపు కొత్తపర మండలం అన్నవరపులంక గ్రామంలో తీవ్ర వరదల వలన సర్వం కోల్పోయిన గ్రామస్తులను వారు పరామర్శించారు. ఇళ్ల నీట మునిగి, కట్టుబట్టలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటపడాల్సి వచ్చిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారని, కచ్చితంగా ఆదుకుంటారన్నారు. గుంటూరు జడ్పి చైర్మన్ హెనీ క్రిస్టినా, హార్వెస్ట్ ఇండియా సంస్థ నిర్వహకులు కత్తెర సురేష్ సహకారంతో దుప్పట్లు, దోమ తెరలు, వంట పాత్రలను పంపిణీ చేశారు. మరోవైపు సాయంత్రం వరద సహాయ కార్యక్రమాలోల భాగంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 61వ డివిజన్‌లోని శాంతి నగర్ మజీద్ ప్రాంతంలో ఆమె పర్యటించారు. కచ్చితంగా ఈ విపత్తులో నష్టపోయిన వారందర్ని ఆదుకుంటామని పరిటాల సునీత స్పష్టం చేశారు.

# నాటు తుపాకీ కేసులో ముగ్గురి అరెస్టు



నిందితులను చూపుతున్న పోలీసులు

**రామగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

మండలంలో మంగళవారం సుద్దకుంట పల్లిగ్రామంలో నాటుతుపాకీతో హల్‌ఛల్ చేసిన సంఘటన సంచలనం రేకెత్తించింది. రామగిరి సీఐ శ్రీధర్, ఎస్ఐ సుధాకర్‌యాదవ్‌లు బుధవారం సాయంత్రం అరెస్టు వివరాలను విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. మంగళవారం సుద్దకుంటపల్లి గ్రామంలో గంగాధర్, చెన్నకేశవల మధ్య గొడవ జరిగింది. చెన్నకేశవ అనే వ్యక్తి గంగాధర్‌ని కర్రతోకొట్టాడని కేసు నమోదు చేశారు. గంగాధర్ వద్ద నాటు తుపాకి ఉందని పోలీసులకు విచారణలో తేలడంతో జిల్లా ఎస్పీ రత్న, ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులు ఆదేశాలతో సుద్దకుంటపల్లి గ్రామానికి వెళ్లి చెన్నకేశవుని అదుపులోకి తీసుకోగా అతని వద్ద ఉన్న నాటు తుపాకి, నాలుగు 7.5 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. చెన్నకేశవ, గంగాధర్‌లు సమీప బంధువులు, గంగాధర్ భార్య పేరు మీద ఉన్న ఇంటిని అమ్మి అందులో 1.25 లోలతో అక్రమ లిక్కర్ అమ్మేవారు. దీనిపై గతంలో రామగిరి పోలీస స్టేషన్‌లో చెన్నకేశవపై కేసు కూడా నమోదైంది. గంగాధర్ బయట ఉండి నీకు బెయిల్ ఇప్పించి బయటకు తెస్తానని చెప్పి మోసం చేశారు. అప్పటి నుంచి వీరి మధ్య గొడవలుప్రారంభమయ్యాయి. అంతేకాకుండా చెన్నకేశవ భార్య సాయిలీలను లైంగికంగా వేదింపులు చేస్తున్నారని గంగాధర్‌పై రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఈ ఏడాది మార్చిలో కేసు నమోదు చేశారు. గతంలో చెన్నకేశవ, గంగాధర్‌లు ప్లాట్లు వ్యాపారం, దందాలు చేసేవారని, ఆయుధం ఉంటే ఇలాంటివి బాగా చేయవచ్చని ఉద్దేశ్యంతో ధర్మవరంకు చెందిన ఆనంద్ అనే వ్యక్తితో ఈ తుపాకిని రూ.1.50 లక్షలకు కొనుగోలు చేశారు. ఆనంద్ గతంలో మూడున్నర సంవత్సరాలు ఉజ్జైని జైలులో శిక్ష అనుభవించారు. జైలులో ఉన్నప్పుడు తుపాకులు అమ్మేవారు తనకు తెలుసు నని గంగాధర్, చెన్నకేశవులకు తుపాకిని కొనుగోలు చేయించారు. గంగాధర్ వద్ద ఉన్న తుపాకితో గొడవలు జరిగినప్పుడు దానిని చూపించి బెదిరించ డంతో చెన్నకేశవ బంధువులైన గణేష్, లింగమయ్యలు తుపాకిని లాక్కొ న్నారు. ఎస్ఐ దీనిపై విచారణ చేసి తుపాకిని స్వాధీనం చేసుకుని వీరి ముగ్గురిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు వారు తెలిపారు.

# తహాశీల్దార్, ఎంపిడిఒ, మండల స్థాయిలో అందే సేవల బోర్డును ప్రదర్శించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

తహాశీల్దార్, ఎంపిడిఒ కార్యాయాల వద్ద మండల స్థాయిలో అందే సేవల బోర్డును తయారు చేసి ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టమ్ సంబంధించి వివిధ శాఖల అధికారులు, ఆర్డీఒలు, తహాశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమీషనర్లు, మండల సర్వేయర్లు, సిఎస్‌డిలతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టమ్‌పై త్వరలో ముఖ్యమంత్రి రివ్యూ నిర్వహించడం జరుగుతుందని ప్రజా సమస్యలను జిల్లాలోని అధికారులు పరిష్కరించే దిశగా వెళుతున్నారని దీనిని మరింత త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలు వచ్చిన రోజునే ఓపెన్ చేసి దానిని క్షుణ్ణంగా పరిశీలించి అర్థం చేసుకుని పరిష్కరించేందుకు గడువు వుంటుందని సమస్యను సంపూర్ణంగా పరిష్కరించేందుకు వీలవుతుందన్నారు. జిల్లాలో రెవెన్యూశాఖకు సంబంధించి 1346 అర్జీలు వచ్చాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి 294 అర్జీలు వచ్చాయని, దీనికి సంబంధించి మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపల్ కమీషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సుకు సంబంధించి 268 వున్నాయని మండల సర్వేయర్లతో సమీక్ష సమవేశం ఏర్పాటు చేసి త్వరగా పూర్తి చేసేలా చూడాలని ఏడి సర్వే వారిని ఆదేశించారు. పంచాయతీరాజ్‌కు సంబంధించి 260 వచ్చాయని, దీనికి సంబంధించి డిపిఒ జిల్లా పరిషత్ సిఇఒకు త్వరగా పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. పోలీసు 232, సివిల్ సప్లై 156, సోషల్ వెల్ఫేర్ 103, ఏపిఎస్‌డిపిఎల్ 90, సమగ్రశిక్ష అభియాన్ 87, తెల్లరేషన్‌కార్డుల కొరకు 130, పంచాయతీ సెక్రటరీలు 86, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సెక్రటరీలు 75 పిర్యాదులు వచ్చాయని దీనిపై డిసిఒ, డిడి సోషల్ వెల్ఫేర్, డిస్టిక్ బిసి వెల్ఫేర్, డిఇఒ క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారునికి అర్థమయ్యే విధంగా కనీసం 15 పదాలతో నిండిన ఎండార్స్‌మెంట్ వుండాలన్నారు.

గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను 24 గంటల్లో ఓపెన్ చేసి మీకు సంబంధించినవి కాకుండా వుంటే సంబంధిత అధికారులకు వెంటనే పంపే విదంగా పుష్ చేయాలన్నారు. మండల స్థాయిలో జరిగే కుల ధృవీకరణపత్రము, అడంగల్, 1బి, తెల్లరేషన్‌కార్డులు, పెన్షన్లు ఇలాంటి సమస్యలను జిల్లా స్థాయిలో అర్జీలు వస్తున్నందున మండల స్థాయిలో ఇవ్వాల్సిన సేవలు అని ఒక బోర్డు తయారు చేసి తహాశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయం ముందు సోమవారంనప్రదర్శించాలన్నారు. ఇది తెలుగులో వుండాలని తద్వారా ప్రజలు జిల్లా కేంద్రానికి రాకుండా మండల స్థాయిలో పరిష్కారం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాకల జిల్లా అధికారులు, ఆర్డీఒలు, తహాశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమీషనర్లు, మండల సర్వేయర్లు, సిఎస్‌డిటిలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఈ నెల 14వ తేది నుండి 17వ తేది వరకు జరిగే స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంతో పాటు అక్టోబర్ 2వ తేదిన గాంధీ జయంతి రోజు జరిగే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు మండల అభివృద్ధి అధికారులు,మున్సిపల్ కమీషనర్‌లు, ఈఒఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మల్లికార్జున, ధర్మవరం, పుట్టపర్తిడిఎల్‌డిఒ శివకుమారి, పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్ ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జాయతీ స్థాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా రూపొందించడం జరిగిందని, పరిశుభ్రత లేకుంటే ప్రజలు ఆరోగ్యంగాఉండడం సాధ్యం కాదని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛంధంగా ఇందులో పాలు పంచుకున్నప్పుడే రోగాల వ్యాప్తిని గ్రామస్థాయి నుండి అరికట్టడం సాధ్యమౌతుందన్నారు. జాతీయ స్థాయిలోజరిగే ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని, నిర్దేశించిన అంశాలన్నీ డేటా ఎంట్రీఅప్‌లోడ్ చేయడమే కాకుండా క్షేత్రస్థాయిలో కూడా వాటిని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా 17వ తేది నుండి సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం ద్వారా మున్సిపల్, గ్రామస్థాయి స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలు ప్రారంభించి అన్ని చోట్ల ప్రజలను భాగస్వాములు చేసి శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాలను ఎంపిడిఒలు నిత్యం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

02ATP27_02ATP27.qxd 11-09-2024 PM 10:25 Page 1



## విజయవాడ వరద బాదితుల కోసం స్పందించిన కళ్యాణదుర్గం ప్రజలకు ధన్యవాదాలు

### -ఇక విరాళాలు చాలు-రేపటి నుండి విరాళాలు ఎవరూ ఇవ్వొద్దు -ఎమ్మెల్యే సురేంద్రబాబు విజ్ఞప్తి

కళ్యాణదుర్గం,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

విజయవాడ వరద బాదితులను అదుకునేందుకు ప్రజందరు సహకరించి, విరాళాలు, నిత్యావసర సరుకులు అందజేయాలని ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఇచ్చిన పిలుపునందుకున్న కళ్యాణదుర్గం టిడిపి పార్టీ వర్గాలు, ప్రజలు స్పందించి భారీగా విరాళాలు, టన్నుల కొద్ది నిత్యావసర సరుకులు అందించారని, ప్రజల స్పందించిన తీరు అద్భుతమని, సహకరించిన వారందరికీ ధన్యవాదాలు అంటూ ఎమ్మెల్యే సురేంద్రబాబు అభివర్ణించారు.ప్రజలందరి సహకారంతో విజయవాడలోని తమకు కేటాయించిన 42వ డివిజన్‌లోని సుమారు 6వేల కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడం ఎంతో తృప్తినిస్తోందని ఎమ్మెల్యే సందేశం పంపారు. టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరదబాదితులను అదుకునేందుకు పడుతున్న తపనకు తాను కూడా అయనకు తోడుగా నిలబడాలని స్వయంగా రూ.50లక్షల చెక్కు ఇవ్వడంతో పాటు నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యంతో మరో 10 లక్షల నగదుతో పాటు వేలాది టన్నుల నిత్యావసర సరుకులను ప్రత్యేకంగా కిట్లు తయారు చేసి ఇంటింటికీ అందించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. అయితే గురువారం నుండి ఎవరూ విరాళాలు ఇవ్వవద్దని, నిత్యావసర సరుకులు వితరణ నిలిపివేయాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు విజయవాడ నుండి పంపిన సందేశంలో విజ్ఞప్తి చేసారు.వరదబాదిత ప్రాంతాల్లో తనకు తోడుగా పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలకు అయన ధన్యవాదాలు తెలిపారు.బుధవారం పంపిణీ అనంతరం మిగిలిన వస్తువులను గురువారం కూడా పంపిణీ చేస్తామని అయన పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన బ్రహ్మసముద్రం విధ్యార్థులు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త,


విద్యార్థులతో ఉపాధ్యాయులు

మండల కేంద్రం లోని జిల్లాపరిషత్ పాఠశాల విధ్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కు ఉంపికైనట్టు ప్రదానోపాధ్యాయుడు చంద్రమౌళి తెలిపారు. యూ-16 విభాగంలో 600 మీటర్ల మెదటి స్థానంలో జీ శివలింగమ్మ,బి నరసింహులు లాంగ్‌జంప్‌లో మెదటిస్థానంలో గెలుపొంది వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.త్వరలో గుంటూరు జిల్లాలో జరగబోవు పోటీలలో పాల్గొంటారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పీఈటి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొజ్జగణపయ్య నిమజ్జనం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త,


నిమర్జనానికి తరలివెళ్తున్న వినాయకుడు

మండల కేంద్రం లో వినాయక చవితినుండి బొజ్జగణపయ్యకు విశేషపూజలు జరిపిన ప్రజలు ప్రతిరోజు అన్నదానం ప్రత్యేకపూజలతో గణపయ్యను కొలిచిన ప్రజలు గణపయ్యను పూజించిన అనంతరం భుదవారం వినాయకుని గ్రామ వీధులవెంట ఊరేగింపుగా నృత్యాలతో డ్రమ్ములతో ఘనంగా నిమర్జనానికి తీసుకెళ్ళి వినాయకున్ని నిమర్జనం చేశారు.

## నివాళులు అర్పించిన ఉన్నం హనుమంతరాయ చౌదరి

శెట్టూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


నివాళులు అర్పిస్తున్న ఉన్నం హనుమంతరాయచౌదరి

మండలంలోని కైరేవు గ్రామంలో టిడిపి సీనియర్ కార్యకర్త హరిజన మల్లెల మహేష్ అనారోగ్య కారణంతో స్వర్గస్తులయ్యారు. ఆయన భౌతిక కాయాన్ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## శ్రీసత్యసాయి వాటర్ సప్లైవేతన బకాయిలు విడుదల

పుట్టపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురంజిల్లాలో శ్రీసత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు బోర్డు ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు త్రాగునీటిని అందించే పథకంలో పనిచేస్తున్న 536 మంది కార్మికులకు గత 7 నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం విధితమే. ఈ విషయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి రూ.30 కోట్ల వేతన బకాయిలనువిడుదల చేసినట్లు అధికార వర్గాలు ఒక ప్రకటనలో తెలియజేశాయి. 1341 గ్రామాలలో సుమారు 20 లక్షల మంది జనాభాకు ఈ పథకం క్రింద త్రాగునీరు అందించడం జరుగుతోంది. ఈ యేడాది ఫిబ్రవరి నెల నుండి వేతనాలు నిలిచిపోవడంతో రూ.30 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయి. దీంతో కార్మికులు గత కొన్ని రోజులుగా సమ్మెబాట పట్టడంతో పాటు వివిధ వినూత్న రీతులలో నిరసన తెలియజేస్తుండడంతో ఎట్టకేలకు ఈ విషయాన్ని ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. దీంతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ఆర్థిక శాఖ కార్యదర్శికి బిఆర్ఓ ఇవ్వడంతో ఇందుకులనుగుణంగా పంచాయతీరాజ్ శాఖముఖ్య కార్యదర్శి జీవో విడుదల చేసినట్లు తెలియజేశారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబు పిలుపుకు స్పందించిన గ్రామీణ యువత....

### వరద బాధితుల కోసం వాల్మీకి రామాంజినేయులు విరాళం....

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:


ఎమ్మెల్యే సురేంద్రబాబుకి విరాళం అందజేస్తున్న బోరంపల్లి వాల్మీకి రామాంజినేయులు

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు విజయవాడ వరద బాధితులు సహాయార్థం సహకరించాలని ఇచ్చిన పిలుపుకు గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రజలు స్పందిస్తున్నారు. కళ్యాణదుర్గం మండల పరిధిలోని బోరంపల్లి గ్రామానికి చెందిన శివగంగ ఏజెన్సీ నిర్వహకులు వాల్మీకి రామాంజినేయులు తన వంతు సహాయంగా రూ.5,116లు విరాళం ఎమ్మెల్యే సురేంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టాలోన్ల ఉన్న వరద బాధితుల కోసం నేను సైతం అంటూ యువకులు కూడా స్పందించడాన్ని ప్రశంసించారు.

## ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలెంటీర్ల సేకరించిన విరాళం 63,830

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


వరద బాధితులకు విరాళాలు సేకరిస్తున్న దృశ్యం

ఎ న్ వి జి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు ఆంధ్రప్రదేశ్‌లోని వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఏడు రోజులపాటు సేకరించిన విరాళాలు ఈ రోజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.జయరామరెడ్డి ఆధ్వర్యంలో లెక్కించడం జరిగింది. ఐదు బృందాలుగా ఏర్పడి ఏడు రోజులుపాటు రోజుకు ఒక గంట చొప్పున ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ కె.శ్రీధర్ ఆధ్వర్యంలో సాయి, నవీన్, శ్రీలత, పురుషోత్తం, సోనియా బృందాలు మొదటి రోజున ప్రభుత్వ కార్యాలయాలు రెండవ రోజున పోలీసు శాఖ, జైలు, కోర్టు పరిసరాలు మూడవ రోజు మార్కెట్ యార్డు పరిసరాలు, ఉచిత డిఎస్సీ శిభిరం నాలుగవ రోజు ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలు ఐదవ రోజు వారి రగామాల్లో ఆరవ రోజు ఆర్‌టిసి, ప్రైవేట్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఏడవ రోజు పట్టణంలోని షాపులలో విరాళాలు సేకరించారు. ఈ విరాళాలు కళ్యాణదుర్గం ఆర్‌డిఓ డాక్టర్ రాణి సుస్మితచే సెప్టెంబర్ 4న ప్రారంభించి, డిఎస్పి, సిఐ ఎఆర్ఓ, మున్సిపల్ కమిషనర్, సబ్ రిజిస్ట్రార్, సాధారణ పౌరులు సైతం వివరాల్లో భాగస్వాములు అయ్యారు. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ కె.శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లను అభినందించారు. ఈ విరాళాలను రేపటి రోజు ఆర్‌డిఓ సమక్షంలో కలెక్టర్‌కి అందజేస్తారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవిశంకర్, సూర్య నాగిరెడ్డి, గురు మోహన్, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పంపిణీ చేసే నిత్యావసర సరుకులను పరిశీలించిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

విజయవాడ కేంద్రం లో వరద బాధితులకు శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో వరద బాధజతులకు పంపిణీ చేయనున్న నిత్యావసర సరుకులు ప్యాకింగ్‌ను పరిశీలించారు. ఒక్కో కుటుంబానికి ఎక్కువ రోజులు వచ్చేలా కూరగాయలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం పరిశీలించి కూరగాయలను ప్యాసింగ్ చేశారు. స్థానిక గృహిణిలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మా కష్టాలు గుర్తించి మాకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడానికి మీరు ముందుకు రావడం అది పెద్ద మొత్తంలో మాకు పంపిణీ చేయడం చాలా సంతోషమని కృతజ్ఞతలు తెలిపారు.

## కోనంపల్లిలో విషయం తాగిన వ్యక్తి

బెలుగుప్ప, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని కోనంపల్లి గ్రామంలో హరిజన వన్నూరు స్వామి(32) మధ్యాహ్నం 3 గంటలకు ఇంటిలో ఉన్న పురుగుల మందును తాగి ఆపస్మారకస్థితికి చేరుకున్నారు. వెంటనే అతనిభార్య భారతి తెలుసుకుని అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భారతి మాట్లాడుతూ.. అత్తా మామలు, మొగుడు నన్ను టార్చర్ చేయడం వల్ల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ విధంగా చేసుకున్నట్లు ఆమె వివరించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కాళ్ల చేతులు నిలబడి పోయాయి.

## గొర్రెల్లో అబ్రివేషన్ రక్తనమూనాల సేకరణ

బెలుగుప్ప, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


రక్త మూలాలను సేకరిస్తున్న పశువైద్యాధికారి రమేష్

మండల పరిధి లో శ్రీరంగపురంలో జయరామ్ 20 గొర్రెలు ఈసుకు పోవడం వల్ల ఆ విషయం తెలుసుకుని వెంటనే పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ 20 గొర్రెలు, 8 పొట్టేళ్ల రక్తనమూనాలను సేకరించి వాటిని కళ్యాణదుర్గం పశువైద్య కేంద్రంలో పరీక్షణలకై పంపించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. గొర్రెల్లో, మేకల్లో రెండు శాతం మాత్రమే ఈసుకుపోవడం జరుగుతుంది. అందుకుగాను ఆ గొ ర్రెలు, మేకల కాపర్లకు అధైర్య పడకుండా ఉండాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, భారతి, గొర్రెల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చిక్కనేశ్వర వినాయక నిమజ్జనం....

కణేకల్లు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:


నిమజ్జనానికి బయలుదేరిన గణనాథుడు

మండల కేంద్రం శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయంలో ప్రసిద్దిచెందిన వినాయక స్వామి ఉత్సవాలల్లో భాగంగా ఐదవ రోజు బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ట్రాక్టర్‌పై వినాయక ప్రతిమను కూర్చొని పెట్టి స్వామిని అలంకరించి పట్టణ పురవీధుల గుండా మేల తాళాల మధ్య స్థానిక దేవాలయం నుండి కిందికేర వరకు బస్టాండ్ మీదుగా శ్రీ చిక్కనేశ్వర వడియార్ హెచ్ఎల్‌సి కాలువలో స్వామివారిని నిమజ్జనం గావించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ముఖ్యంగా శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన నాయక కమిటి వారు ఈ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో ఎలాంటి రంగులు వేయకుండా డీజేలు లేకుండా సంస్కృతి సంప్రదాయాల మధ్య మేళ తాళాలతో భక్తి పాటల మధ్య స్వామివారి నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది...

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

గుత్తి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


సెల్‌ను అందచేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న యాతుల్లా అనే వ్యక్తి తన ఆటోలో ఓ ప్రయాణీకురాలు మరిచిపోయిన విలువైన సెల్‌ఫోన్ అందచేసి తన నిజాయితీ చాటుకున్నాడు. గుత్తి ఆర్ఎస్‌కు చెందిన ఓ ప్రైవేటు టీచర్ కళ ఆటోలో ప్రయాణిస్తూ తన సెల్‌ఫోన్‌ను అటోలో పెట్టి మరిచిపోయింది. గమనించిన యాతుల్లా ఆమె అడ్రస్సు తెలుసుకుని ప్రయాణికురాలికి తన సెల్‌ఫోన్ అందచేశాడు. అతన్ని సిపిఐ కార్యదర్శి నజీర్‌తో పాటు పలువురు ఆటో డ్రైవర్లు అభినందించారు.

## వినాయక మండపం వద్ద అన్నదానం

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


పూజల్లో పాల్గొన్న జెఇ వెంకటస్వామి

అభయ వినాయక సేవా సమితి మార్కెట్ మహారాజ్ వినాయక మండపం వద్ద బుధవారం నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా శ్రీలక్ష్మీనర సింహ స్వామి ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు జెఇ వెంకటస్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించార. ఈ సందర్భంగా జెఇ వెంకటస్వామి, సభ్యులు చంద్రమోహన్‌యాదవ్, రాము, తదితరులు పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వాసుపత్రి కమిటీ ఏర్పాటు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కమిటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వాసుపత్రి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ చేతన్, సహాయ చైర్మన్‌గా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, కన్వీనర్‌గా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రోహిత్‌కుమార్, సభ్యులుగా ఎంపి పార్థసారధి, మాజీ మున్సిపల్‌చైర్మన్ బిఎస్ విద్యాసాగర్, బాలాజీ, మంజువాణి, ఒబులమ్మ, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీదేవి, ప్రభుకుమార్, తిపేంద్రనాయక్, లక్ష్మీనరసింహారెడ్డిలు వున్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

లేపాక్షి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


వినాయకున్ని నిమజ్జనానికి తీసుకెళుతున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షితో పాటు పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. లేపాక్షిలో భజన మందిరం, ఎస్‌సి, కాలనీ, పాతలేపాక్షి, వీవర్స్ కాలనీ, నంది వినాయకచవితి, బిసలమానేపల్లి, తదితర గ్రామాల్లో వినాయకుని నిమజ్జనం కార్యక్రమం జరిగింది. ఆయా ప్రాంతాల్లో వినాయకుని విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిజెల నడుమ యువత కేరింతలు కొడుతూ నాట్యాలు చేస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సమీపంలోని చెరువులో వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించార. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ జయప్ప, నాయకులు ఆనంద్‌కుమార్, సర్పంచులు ఆదినారాయణ, నాగేంద్రకుమార్, మండల ఉపాధ్యక్షులు అంజన్‌రెడ్డి, మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## మండల సమైక్య అధ్యక్షురాలికి ఘన సన్మానం

లేపాక్షి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


మండల సమైక్య అధ్యక్షురాలిని సన్మానిస్తున్న దృశ్యం

మండల సమైక్య అధ్యక్షురాలు అరుణను స్థానికులు ఘనంగా సత్కరించారు. ఇటీవల అరుణ మండల సమైక్య అధ్యక్షురాలిగా ఎంపిక చేశారు. ఆమె ఎంపికను పురస్కరించుకుని పాత లేపాక్షి వినాయక సేవాసమితి నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ తనను మండల సమైక్య అధ్యక్షురాలిగా ఎంపికకు కారకులైన మండల టిడిపి కన్వీనర్ జయప్ప, తదితర తేదేపా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనను సత్కరించిన వారికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 15న గోరంట్లలో సాహితీ సాంస్కృతిక వేదికగా ఆత్మీయ సమ్మేళనం

గోరంట్ల, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

గోరంట్ల మండలానికి చెందిన సాహితీ సాంస్కృతిక కళా రంగాల వారిని ప్రోత్సహించాలనే తలంపులో నూతనంగా ఏర్పాటు చేసిన గోరంట్ల సాహితీ సాంస్కృతిక వేదిక సమూహం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రచయిత నరెద్దుల రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో ప్రతిభ గల వారిని ఒక వేదికపైకి తీసుకరావాలనే ఆలోచనతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలో ఈ నెల 15వతేదీ ఆదివారం ఉదయం 10గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్యం, సాంస్కృతిక రంగం టెలీ ఫిల్మ్, నృత్యం, సేవా రంగం ఇలా వివిధ రంగాల్లో కృషి చేసిన వారిని ఈ వేదికపైకి తీసుకరావాలనే ఆశయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆయా రంగాలపై అభిలాష కలిగిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నరెద్దుల రాజారెడ్డి, సుధాకర్, దేవాంగం జగదీశ్వర్ తెలిపారు.

## కాంట్రాక్ట్ నర్సులను రెగ్యులర్ చేయాలని ధర్నా

గుత్తి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


వినతి పత్రం అందజేస్తున్న కాంట్రాక్ట్ నర్సులు

నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా 2015లో కాంట్రాక్ట్ పద్ధతిన స్టాఫ్ నర్సులుగా నియమితులైన తమ సర్వీసును ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక ప్రభుత్వవైద్యశాలలో ధర్నా నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా తాము కనీస వేతనాలతో పనిచేస్తున్నామని పనికి తగ్గ వేతనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిఓ 115ను రద్దు చేసి తమ సర్వీసును క్రమబద్దీకరించాలని వారు సూచించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యల్లప్పకు వారు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో రామాంజనమ్మ, దివ్యభారతి, సునీత, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## మూడవ దఫా అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం..

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ దఫా ఆన్లైన్ డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రక్రియలో ఈ నెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి, 11 నుండి 18వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవడానికి, 19వ తేదీ వెబ్ ఆప్షన్స్ మార్చుకోవడానికి వీలుంటుందని, 22వ తేదీన సీటు కేటాయింపు జరుగుతుందని వెబ్ ఆప్షన్ పెట్టుకున్న విద్యార్థినీ విద్యార్థులు 22 నుండి 25వ తేదీలోపు కళాశాలలో రిపోర్టు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఇదే అడ్మిషన్లకు చివరి అవకాశమని, ఇంతవరకు రిజిస్ట్రేషన్ చేసుకోని ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థినీ విద్యార్థులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## ఉపాధ్యాయుడే సమాజ నిర్ధేశకుడు....

### డి.కొండాపురంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం...

రాయదుర్గం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్తం:


ఉపాద్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఉపాద్యాయుడు సమాజాన్ని నిర్దేశించే మార్గదర్శకుడని ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్ పేర్కొన్నారు. బుధవారం రాయదుర్గం మండల పరిధిలోని డి.కొండావురం ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులు రామాంజినేయులు, చిత్రయ్యలను ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. హెచ్ఎం విశ్వనాథ్ పాఠశాల స్థాయిలో ప్రతిఏటా విద్యా బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానం చేస్తారు. ఇందులో భాగంగా గణిత ఉపాధ్యాయుడు రామాంజినేయులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు చిత్రయ్యలకు పూలమాలలు, శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ భావి భారత పౌరులను సమాజానికి అందించే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను తమ బిడ్డలుగా భావించి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంసన్, మురళి, బాగ్యలక్ష్మి, ఎర్రిస్వామి, వరహాలు, ఖలందర్, స్వర్ణలత, గురుస్వామి, రోశయ్య, భారతి పాల్గొన్నారు.

## సిఐ శ్రీధర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


సిఐ శ్రీధర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న టిడిపి నాయకులు

చెన్నేకొత్తపల్లి మండల కేంద్రం లో ఉన్న సిఐ కార్యాలయంలో కొత్తగా వచ్చిన సిఐ శ్రీధర్‌ను బుధవారం మండల తెలుగుదేశం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సీఐకి శాలువాతో సన్మానించి బొకేలు అందజేశారు. మండలంలో శాంతి భద్రతలను విఘాతం కలిగించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, తావు లేకుండా, చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీఐను కలిసిన వారిలో టిడిపి మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, మాజీ ఎంపిపి అమరేంద్ర నాయకులు, సూర్యనారాయణరెడ్డి, వెంకటంపల్లి చిన్న, ముత్యాలరెడ్డి, ఓబిరెడ్డి, న్యామద్దెల గాండ్ల భాస్కర్‌లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


నిమజ్జనం చేస్తున్న దృశ్యం

ధర్మవరం పట్టణంలో నిర్వహించిన గణపతి నిమజ్న కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ప్రజల సౌకర్యాన్ని మెరుగు పర్చడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం కోసం మంత్రి మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని రెండు పెద్ద క్రేన్లను ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, వీధుల్లో పోలీసు పర్యవేక్షణ చేపట్టారు. ట్రాఫిక్ ఇబ్బందులను నివారించేందుకు, ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు అనేక చర్యలు చేపట్టారు. పోలీసు శాఖ, వైద్య, విద్యుత్, ఇతర విభాగాల అధికారులు ఏ చిన్న సమస్య తలెత్తకుండా పనులు పూర్తి చేశారు. మంత్రి కార్యాలయ సిబ్బంది, నిమజ్జన కార్యక్రమం సక్రమంగా సాగేలా ఆకస్మిక సమస్యలను వెంటనే పరిష్కరించారు. చెరువు సమీపంలో క్రేన్లను ఏర్పాటు చేసినందుకు, నిజ్జన కార్యక్రమం ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించినందుకు ధర్మవరం ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయం ఇన్‌చార్జ్ హరీష్, మంత్రి పిఏ మల్లికార్జున, కార్యాలయ సిబ్బంది, బిజెపి నాయకులు దోలా రాజారెడ్డి, డి.చెర్లోపల్లి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు బూదగవి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు

### - ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి, పీడీ ప్రవీణ్‌బాబు

ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన బూదగవి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

మండల పరిధిలోని బూదగవి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రవీణ్‌బాబు బుధవారం తెలిపారు. జిల్లా కేంద్రం అనంతపురంలో గతనెల 27వ తేదీన డి స్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన రమాదేవి, సౌమ్య, అంజూమ్ బాలికల విభాగంలోనూ, వినయ్, అజమ్, యం.రామ్‌చరణ్‌తేజ్ బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరు ఈనెల 14, 15 తేదీల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా వారితోపాటు ఉపాధ్యాయులు ఇటుక నల్లప్ప, నాగరాజు, శ్రీనివాసులు, మృత్యుంజయ, నాసీర్, భాస్కర్, లలిత, మహజబీన్ విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయకుని లడ్డు ప్రసాదం బహిరంగ వేలం

ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


వినాయకుని లడ్డు ప్రసాదం, ఇతరత్రా వస్తువులను వేలంలో దక్కించుకున్న భక్తుల దృశ్యం

పట్టణంలోని 10వ వార్డు పాత బళ్లారి రోడ్డులో కొలువుదీర్చిన కాణిపాక వరసిద్ధి వినాయకుని లడ్డు ప్రసాదం, ఇతరత్రా వస్తువుల బహిరంగ వేలం ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం పోటీపోటీగా కొనసాగింది. స్థానికుడు మిట్ట బాబు 72,000 రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకోగా, వెండి చైన్/ఉంగరాన్ని పెద్దకోట్ల మురళి 25,500 రూపాయలకు, వెండి కడియాన్ని బూసన్నగారి ప్రతాప్ (సన్న) 13,000 రూపాయలకు, శాలువాను జంగం రాజా 12,000 రూపాయలకు, కందువాను పెద్దకోట్ల వన్నూరుస్వామి సోదరులు 8,100 రూపాయలకు దక్కించుకున్నారు. అనంతరం కాణిపాక వరసిద్ధి వినాయకుడికి విశేష పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు.

# సేవా కార్యక్రమాలు.. ముగించుకుని తిరిగి వచ్చిన రెడ్ క్రాస్ బృందం సభ్యులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశముల మేరకు, జిల్లా రెడ్ క్రాస్ చైర్‌పర్సన్ కాపు భారతి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీకి చెందిన పది మంది యూత్ రెడ్ క్రాస్ బృందం వారం రోజులపాటు రాష్ట్ర రెడ్ క్రాస్ పర్యవేక్షణలో వరద సహాయ కార్యక్రమములలో పాల్గొని జిల్లాకు తిరిగి రావడం జరిగింది. ఈ సందర్భంలో ఈ యూత్‌రెడ్ క్రాస్ బృందానికి రెడ్ క్రాస్ భవనములో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించుకోవటం జరిగినది. ఈ సందర్భంగా బృంద సభ్యులు మాట్లాడుతూ.. వరదలలో అన్ని కోల్పోయి నిస్సహాయ స్థితిలో వున్నా ఎందరో అభాగ్యులకు చేతనైన సహాయం చేసే అవకాశం రావటం ఎంతో మానసిక ఆనందం కలిగించిందని గత పది రోజులు చేసిన సేవ జీవితంలో మరుపురాని అనుభూతిని కలిగించిందని నిస్సహాయులను వారి కష్టాలను చూసినప్పుడు తమకు ఆకలి, నిద్ర, భయం, గాయాలు, సదుపాయములు, ఏమి గుర్తురాలేదని కేవలం వారి కళ్లలో కృతజ్ఞత మాత్రమే మిమ్మల్ని నడిపించింది అని బ్రతికున్నంత కాలం ఎప్పుడు ఎలాంటి కష్టం వచ్చినా తమ వంతు సేవ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, మేనేజింగ్ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, ఆలంబన జనార్ధన్, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్ గౌడ్, విష్ణు ప్రియ, ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సుంకర రమేష్, జీవన్ కుమార్ రెడ్ క్రాస్ సిబ్బంది, యూత్ రెడ్ క్రాస్ సభ్యులు పుల్లయ్య, చెన్నకేశవరెడ్డి, చిన్నాగాని భరత్ సాయి వర్ధన్, వెన్నపూస దుర్గ భాను ప్రకాష్‌రెడ్డి, బుక్కే అభిషేక్ నాయక్, కుమ్మర అశోక్, పొత్తేతి యల్లమంద, దంగవత్ సంతోష్‌నాయక్, చాకలి తిప్పేస్వామి, బురుజులు గణేష్, కుమ్మగొండ మహేంద్ర పాల్గొన్నారు.


సేవల అనంతరం తిరిగి వచ్చిన బృందం సభ్యులు

## క్రికెట్‌ను తిలకించేందుకు వికలాంగులకు ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేయండి

**- మాంఛో ఫెర్రర్‌ను కోరిన విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న**

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలో ఆర్డిటి స్టేడియంలో గత వారం రోజుల నుంచి దులీప్ టోర్నమెంట్ జరుగుతున్నదని ఈ టోర్నమెంట్‌కు ఎంతో మంది ఆసక్తికరంగ వచ్చి తిలకిస్తున్నా రని అందులో భాగంగానే ఇటువంటి టోర్నమెంట్లు వికలాంగులు కూడా తిలకించే విధంగా స్టేడియంలో ఒక ప్రత్యేక గ్యాలరీ వికలాంగుల కోసం ఏర్పాటు చేయాలని ఇటువంటి వాటిని చూడడం వల్ల వికలాంగులకు మనోస్థైర్యం పెరిగే అవకాశం ఉంటుందని వారిలో నైపుణ్యతను బయట పెట్టుకునే దానికి ఉంటుందని ఎంతో మంది వికలాంగులు కూడా క్రీడల్లో రాణిస్తున్నారని ఇటువంటి క్రీడలు తిలకించేందుకు వికలాంగులకు ఒక గ్యాలరీ ఏర్పాటు చేసి వికలాంగులకు ప్రత్యేకంగా ఒక కౌంటర్ ఏర్పాటు చేసి టికెట్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ హాంఛో ఫెర్రర్‌ని వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న కోరారు. ఈ సమావేశంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతోపాటు ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు చోళసముద్రం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

## అనుమతి లేకుండా నీటి తరలింపు.. అడ్డుకున్న రైతులు, టిడిపి నేతలు


నీళ్ల ట్యాంకర్‌ను అడ్డుకుంటున్న ఆయకట్టు రైతులు


రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న టిడిపి నేతలు

.శింగనమల, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ రంగరాయుని చెరువు నుంచి ఆరు రోడ్ల లైన్ పనులకు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణ సంస్థ నీటిని వాడటం అన్యాయమని బుధవారం మండల రైతులు టీడీపీ నాయకులు నీటి ట్యాంకర్‌ను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా చెరువు నీటిని అక్రమంగా తోలుతున్నారని, రైతులు పంటకు నీరు అవసరమని మత్స్యకారులకు చెరువులో నీరు లేకుంటే జీవనం ఇబ్బంది అవుతుందని, వెంటనే నీటి తరలింపును ఆపాలని డిమాండ్ చేశారు. సమస్యను తెలుసుకున్న సిఐ కౌలుట్లయ్య, విఆర్ఓ తాతయ్య చెరువు వద్దకు చేరుకుని రైతులు, టిడిపి నాయకులతో మాట్లాడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మార్కెట్ యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, ఎమ్మార్పిఎస్ నాయకులు చిన్న ఆంజినేయులు, ఎం.ఆదినారాయణ, నాగలగుడ్డం గంగాధర్, చెంద్రాయుడు, మాజీ జడ్పిటిసి రామకృష్ణ, మత్స్యకార్మికుడు శంకర్, బోయ సత్యనారాయణ, ఎరిస్వామి, పెద్దన్న, కాయల సురేష్, మబ్బు, దేరంగుల శంకరయ్య, ముని, గంటా శివ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధికి పాటుపడుతాం..!

**- నీలూరు ప్రజలకు భరోసా కల్పించిన టిడిపి నేత ఆర్,ఆర్,రమేష్**


సమస్యలపై గ్రామస్థులతో చర్చిస్తున్న టిడిపి నేత రమేష్

పామిడి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

గ్రామంలో నెలకున్న సమస్య లను పరిష్కారిస్తూ వాటి అభివృద్ధికి పాటుపడుతామని తెలుగు దేశం పార్టీ నాయకుడు ఆర్, ఆర్,రమేష్ నీలూరు ప్రజలకు భరోసా ఇచ్చారు.మంగళవారం మండల పరిధిలోని నీలూరు గ్రామంలో టిడిపి నాయకులు పర్యటించారు.గ్రామంలో నెలకొన్న సమస్యలపై టిడిపి నేత రమేష్ ప్రజలతో చర్చించగా ఇక్కడ డ్రైనేజీ సమస్య అధికంగా ఉన్నదని ఆయన దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇన్‌ఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌ను సంప్రదించి సమస్యను పరిష్కా రానికి కృషి చేస్తా మని హామీ ఇచ్చారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పార్టీ పోలింగ్ బూత్ కన్వీనర్ బోయ రామాంజినేయులను ఆర్,రమేష్ పరామర్శించారు. అనంతరం గ్రామానికి చెందిన పార్టీ శ్రేణులు విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు గ్రామస్థులతో సేకరించిన 22 ప్యాకెట్లు బియ్యంను పార్టీ కార్యాలయంనకు తరలిస్తున్నామని ఆర్,ఆర్,రమేష్ తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నారాయణరెడ్డి, తిప్పన్న, అసిత్తు, రంజిత్, వెంకటేసు, వర్ధన్, సురేంద్ర, గణేష్, సునీల్, ఓబులేసు, రాఘవేంద్ర, గరుడశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు విరాళాలు సేకరించిన సిపిఐ నాయకులు


వరద బాధితులకు విరాళాలు సేకరిస్తున్న సిపిఐ నాయకులు

ఆత్మకూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఆత్మకూరు మండల కేంద్రంలో బుధవారం సిపిఐ పార్టీ నాయ కులు వరద బాధితుల సహాయా ర్థం మండల సిపిఐ నాయకుడు రామకృష్ణ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు.సిపిఐ కార్యకర్తలు హుండీలు చేతబట్టి ప్రభుత్వ ఆఫీసులు,దుకాణాలు,ప్రజల నుంచి విరాళాలు సేకరించా రు. గ్రామ ప్రజలు,అధికారులు తమకు తోచినంత వరద బాధితులకు ఆర్థిక సహా యం అందించారని సిపిఐ కార్యకర్తలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ,సహాయ కార్య దర్శి శ్రీకాం త్,కూడేరు సిపిఐ నాయకుడు మల్లిఖార్జున, సరస్వతి, శివ, లక్ష్మిదేవి, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజు కొనసాగిన పరిసరాల పరిశుభ్ర కార్యక్రమం

**గ్రేడ్ I కార్యదర్శులు యు.హిదయతుల్లా, రామకృష్ణ,మహమ్మద్ రఫి**

అనంతపురం రూరల్,

సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

విజయవాడలో అధిక వర్షాలు కురిసి వివిధ కాలనీలోని ఇల్లలోకి వర్షం నీరు చేరి ఆ కాలనీలో నివాసించే వరద బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంగా వరద బాధితులకు అండగా నిలిసి వారికి సేవ అందించి ఆ కాలనీల పరిసరాలు పరిశుభ్ర కార్యక్రమం నాలుగవ రోజు నిర్వహించడం జరిగిందని గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శులు యు,హిద యతుల్లా, రామకృష్ణ, మహమ్మద్ రఫి తెలిపారు. పంచాయితీ కార్మికులు, ప్లంబర్స్,ఎలక్ట్రిషన్లుతో వరద బాధితులకు ఎటువంటీ ఇబ్బందులు కలుగకుండా మాకు కేటాయి ంచిన కాలనీల్లో నాలుగవ రోజు ఉదయం నుంచే పారిశుద్ధ్య పనులు చేపట్టీ వరదల వలన అస్తవ్యస్తంగా ఉన్న వీధులు,రోడ్లు, డ్రైనేజీ కాలవలను పంచాయితీ కార్మికులతో శుభ్రం చేయించడం జరిగిందని కార్యదర్శులు యు,హిదయతుల్లా, రామకృష్ణ,మహమ్మద్ రఫి తెలిపారు.


విజయవాడ వరద ప్రాంతాల్లో శుభ్రం చేస్తున్న అనంత పంచాయితీ కార్మికులు

# పౌష్టికాహార మాసోత్సవాలు


మాసోత్సవాల్లో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంపతురం న్యూటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల ఒకటో తేదీ నుంచి 30వ తేది వరకు జరుగుతున్న పౌష్టికా హార మాసోత్సవాలలో భాగంగా బుధవారం అనంతపురం రూరల్ మండల పరిధిలోని వి కలాం గుల కాలనీ-1 అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార మాసోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వై జర్ ఝాన్సీ రాణి హాజరై మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే బాల సంజీవిని కిట్, బియ్యం కందిపప్పు నూనె, పాలు, గుడ్లను గర్భవతులు, బా లింతలు ఇంట్లోనే తినాలని, ఇతర కుటుంబ సభ్యులు తినకూడదని అవగా హన కల్పించడం జరిగింది. అలాగే అంగన్వాడీ కేంద్రం ద్వారా ఇచ్చే పౌష్టికాహారాల ద్వారా ఐరన్, కాల్షియం, మాంసకృత్తులు, పిండి పదార్థాలు సమృద్ధిగా ఉన్నాయన్నారు. అదే విధంగా మహిళ, బాలికల చట్టాలపై కూ డా అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ కవిత, జిఎంఎస్ కె.ప్రసన్నకుమారి, అంగన్వాడి కార్యకర్తలు ప్రమీళ, లలిత, సహాయకురాలు సూరి, గర్భవతులు, బాలింతలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తులకు అన్నదానం


ప్రత్యేక అలంకరణలో వినాయకుడు


భక్తులకు అన్నదానం చేస్తున్న తోట ఓబులేసు

శింగనమల, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని నీరుగంటి వీధిలో చైత్రా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం వినాయక నిమజ్జనం సందర్భంగా జనసేన పార్టీ మండల కన్వీనర్ తోట ఓబులేసు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తానే దగ్గరుండి భక్తులకు భోజనం వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విఘ్నేషుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలు అందరిపై ఉండాలని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు తనకు శక్తిని ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట సురేష్, వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

## ఆందోళన చెందువద్దు అండగా ఉంటాం

**- మృతుని కుటుంబానికి ఆర్,ఆర్ రమేష్ ఆర్థిక చేయూత**


ఆర్థిక సహాయంను అందిస్తున్న టిడిపి నేత ఆర్,ఆర్,రమేష్

పామిడి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఆందోళన చెందవద్దని మేమం తా అండగా ఉంటామని మంగళ వారం అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ పంచాయితీ 15వ వార్డు మాజీ సభ్యుడు గుజ్జర్ రామచంద్రరావు కుటుంబ సభ్యులకు టిడిపి నేత ఆర్,ఆర్ రమేష్ భరోసా ఇచ్చారు. గుంత కల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు టిడిపి నేత రమేష్ మృతిని కుటు ంబ సభ్యులను పరామర్శించి రూ,5 వేలు రూపాయలు ఆర్థిక సహా యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాజీ వార్డు సభ్యుడు మృతి చెందుటం బాధకరం అన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,ఆయన తనయుడు ఈశ్వర్ కృషి చేస్తున్నా రని,తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తలకు అండగా అదుకుంటుంద న్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొమ్మా మోహన్,పత్రా శ్రీనివా సులు,షేక్షావలి,శేఖర్, వన్నూరు, వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద ప్రాంతాల్లో వరద నష్ట సర్వేలో అనంత రెవిన్యూ అధికారులు

అనంతపురం రూరల్,

సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

విజయవాడలో అధిక వర్షాలు కురిసి వివిధ కాలనీలోని ఇల్లలోకి వర్షం నీరు చేరి ఆ కాలనీ లో నివాసించే వరద బాధితులు తీవ్రంగా నష్ట పోవడంతో వరద బాధితులకు అం డగా నిలిసి వారికినష్ట పరిహారం చెల్లింపు కోసం ప్ర భుత్వం ఇంటీంటీ సర్వే చేయించడం జరు గుతుంది.ఈ ఇంటీంటీ నష్ట సర్వే కార్య క్రమంలో అనంత రూరల్ మండల డిప్యూ టీ తహశీల్దార్ శ్రీనివాసులు, సీని యర్ అసిస్టెంట్ ఈశ్వర్‌రెడ్డి ఇంటీంటీకి వెళ్లి సర్వే చేసి వరద భాది తులతో వారికి జరిగిన నష్ట వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద ప్రాంతాలకు వెళ్లి వరద భాది తులు వరదల వలన నష్ట పోయి వివరాలు సేకరించాలని ప్రభుత్వం ఆదేశిం చడంతో వారి ఆదేశాల మేరకుగత నాలుగు రోజులుగా వరద ప్రాం తాలకు వెళ్లి వరద బాధితులతో వరద వలన ఏమి ఏమి నష్టపోయారో సర్వే చేయ డం జరుగుతుందని అందులో భాగంగా నాలుగవ రోజు విజయ వాడలోని 254వ సచివాలయ పరిధీ లో సర్వే చేసి భాధితుల నుంచి నష్ట వివరాలు సేకరించడం జరిగిందన్నారు.


వరద నష్ట సర్వే చేస్తున్న అనంత రెవిన్యూ అధికారులు.

## మండల సర్వ సభ్య సమావేశానికి అధికారులంతా హాజరు కావాలి - ఎంపిడిఓ నిర్మలా కుమారి

శింగనమల, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 19వ తేదిన గురువారం నిర్వహిస్తు న్నట్లు ఎంపిడిఓ నిర్మలాకుమారి తెలిపారు. బుధవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల సర్వ సభ్య సమావేశానికి మండల అధ్యక్షులు, ప్రాదేశిక సభ్యులు, జడ్పిటిసి సభ్యులు మండల అధికారులు, పంచాయితీ కార్యదర్శిలు, గ్రామ సర్పంచులు, వివిధ శాఖలకు చెందిన మండల స్థా యి అధికారులు తప్పక హాజరు కావాలని అధికారులు స్వయంగా వారివారి శాఖలకు చెందిన ప్రగతి నివేదికలు తీసుకుని రావాలని ఆమె కోరారు.


ఎంపిడిఓ నిర్మలాకుమారి

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు పెంచడానికి చర్యలు తీసుకోండి - ఎంఈఓలకు డిఇఓ, ఏసి ఆదేశం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ విషయంలో మీ మండలంలోని డ్రాపౌట్‌లను గుర్తించి అడ్మిషన్ చేయించే విషయంలో ఓపెన్ స్కూల్ డైరెక్టర్ ఎంఈఓలను కూడా భాగస్వాములు చేశారని, ఈ విషయాన్ని పత్రికా ముఖంగా ఇంతకు ముందే తెలియజేశ్యామని, కానీ ఇంత వరకు ఏ ఒక్క మండలంలో కూడా సమావేశాలు పెట్టి ఫోటోలు పెట్టలేదని డీఈఓ బి.వరలక్ష్మి, ఏసి గోవింద్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం ఇప్పుడైనా ఎంఈఓ-1, ఎంఈఓ-2 ఇద్దరూ కలిసి మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకొని ఓపెన్ స్కూల్ పదోతరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్ విషయంలో మీరు కీలక పాత్ర పోషించాలని, ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను జిల్లా కేంద్రంలోని పాత జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని ఓపెన్ స్కూలు విభాగం (ఖాన్) దగ్గర ఉన్నాయన్నారు. మండల వారీగా మేము తయారు చేసి ఉంచామని, తీసుకొని గోడపత్రాలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనికి సంబంధించిన ఫోటోలు మీరు పంపి, సమావేశానికి అయ్యే ఖర్చులు కూడా మీకు ఇవ్వాలని డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. కావున దయచేసి ప్రతి ఎంఈఓ-1, ఎంఈఓ-2 మండలంలో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, వీలైతే మీకు దగ్గరలోని ఎ1 కోఆర్డినేటర్‌లను కూడా కలుపుకొని సమావేశం నిర్వహించాలన్నారు. ఓపెన్ స్కూల్స్ అడ్మిషన్లకు ఈ నెల 25 వరకు గడువు పెంచారన్నారు.

## సబ్సిడిపై పాడి రైతులకు దాణా పంపిణీ

**- పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జి.పద్మనాభం**

శింగనమల, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు 75 శాతం సబ్సిడితో పాడి పశువులకు టిఎంఆర్ సంపూర్ణ దాణాను పంపిణీ చేయడం జరుగుతుందని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జి.పద్మనాభం తెలిపారు. బుధవారం ఆ యన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. ఒక కెజి సంపూర్ణ దాణాకు రైతు 6.50 చెల్లించాలని ఒక్కో పాడి రైతుకు 18 కెజిల వరకు దాణాను సరఫరా చేస్తామన్నారు. 25 మెట్రిక్ టన్నుల సంపూర్ణ దాణా బుక్ చేసుకున్నట్లైతే సరాసరి ఆ గ్రామానికే దాణా లోడు పంపడం జరుగుతుందన్నారు. దాణా కావాల్సిన రైతులు మీ సమీప పశువైద్యశాలకు వెళ్లి ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించాలని, ఈ అవకాశాన్ని పాడి రైతులు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు.


ఎస్ఎంఎల్06 : డాక్టర్ జి.పద్మనాభం

## స్కూల్ గేమ్స్ నిర్వహణపై సమావేశం ఏర్పాటు

**ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ నాగరాజు**

ఆత్మకూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈఓ ఆధ్వర్యంలో హెడ్‌మాస్టర్లు,పిడిలకు సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ గట్టు నాగరాజు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో నిర్వహించే మండల స్కూల్ గేమ్స్ నిర్వహణ తేదిలను నిర్ణయించదును కావున హెడ్‌మాస్టర్‌లు,పిడిలు తప్పక హాజరుకావలసిందిగా కోరారు.

## కందుకూరులో కోలాహలంగా గణేశ్ నిమజ్జన వేడుకలు

అనంతపురం రూరల్,

సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కందుకూరు పంచాయితీలో వినాయక చవితి సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహా నిమజ్జన కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు. పోలీసుల ఆదేశాల మేరకు నియమ నిబంధనలు పాటిస్తూ కందుకూరు యూత్, గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాలను ట్రాక్టర్‌లో అమర్చి గ్రామంలో కేరళ వారి వాయిద్యాలతో మేళతాళాలతో డప్పు ల నడుమ యువకులు ఆనందంతో గణేష్ నిమజ్జన కార్యక్రమాని ఘనంగా నిర్వ హించారు. పంచాయితీలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను నిమజ్జ నాకి యువకులు అంగరంగ వైభవంగా కేరళ వారి వాయిద్యాల మధ్య వీదుల్లోని ఇంటింటికి గణనాథున్ని తీసుకెళ్లి కొబ్బరికియలు కొట్టి గ్రామంలోని మహిళలు మొక్కులు తీర్చుకున్నారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో యువకు లు, పిల్లలు కేరింతలు కొవుతూ రంగులు చల్లుకుంటూ ప్రశాంతంగా గణనా ధుని నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి నియజ్జనం సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు.


కందుకూరులో గణేష్ విగ్రహాన్ని ఊరేగిస్తూన్న దృశ్యం

# చదువుతోపాటు పిల్లల క్రీడల్లో కూడా రాణించాలి

**- ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి**

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఎస్‌టియు సమస్యల సేకరణ సభ్యత్వ స్వీకరణ కార్యక్రమంలో భాగంగా గుత్తి మండలంలో ఉన్నత పాఠశాలలు,ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వాన్ని స్వీకరించడమైంది. ఈ సందర్భంగా గుత్తి రైల్వే బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు స్పోర్ట్స్ మెటీరియల్ వాలీ బాల్స్, షటిల్‌బ్యాట్స్, షటిల్ కాక్స్, టెన్నికాయట్ రింగ్స్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి, గుత్తి ఎస్‌టియు నాయకత్వం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ.. చదువుతోపాటు బాలికలు క్రీడలలో రాణించాలని జిల్లా, రాష్ట్రస్థాయిలో పాల్గొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. వారికి ఎస్‌టియు సంఘము ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామాంజినేయులు, పాఠశాల పిడి.కాంచన, జిల్లా ఆర్థిక కార్యదర్శి జి.ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ మాదన్న, రమణయ్య, జిల్లా నాయకులు, డేనియల్, రామాంజినేయులు, సురేష్‌కుమార్, శంకరయ్య, సూర్య ప్రకాశ్‌రెడ్డి, మండల నాయకులు బసవరాజు, ఆసీఫ్, ఓబులేసు, శివశంకర్, కృష్ణమూర్తి, మద్దయ్య మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెస్ట్ నర్సాపురంలో పశువులకు గర్భకోశ చికిత్స శిబిర్ణం

**- ప్రాంతీయ పశువైద్యశాల అధికారి డా.జి.పద్మనాభం**

శింగనమల,

సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం గ్రామంలో బుధవారం ప్రాంతీయ పశువైద్య శాల శింగనమల ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ చికిత్స శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు యదకు రాని పశువులకు ఎన్నిసార్లు ఎదసూది వేసినా కట్టు నిలవని పశువులకు గర్భకోశ వ్యాధులకు ఉచితంగా వైద్యం చేశారు. ఈ సందర్భంగా పలు పశువులకు చూడి పరీక్షలు నిర్వహించారు. అనారోగ్యంతో ఉన్న పశువులకు, గొర్రెలకు వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో శింగనమల ప్రాంతీయ పశువైద్యశాల అధికారి డాక్టర్ జి.పద్మనాభం తరిమెల పశువైద్యాధికారి డాక్టర్ మౌన ప్రియ, అనిమల్ అస్బెండరీ అసిస్టెంట్ గాయత్రి, వరలక్ష్మి, పావణి, గోపాల మిత్ర, మునింద్ర తదితరులు పాల్గొన్నారు.


గర్భచికిత్స నిర్వహిస్తున్న పశువైద్యులు

## బైబిల్ మిషన్ చర్చి వార్షికోత్సవంకు విచ్చేయండి

**జిల్లా పాస్టర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు.సభ్యులు**

అనంతపురం రూరల్,సెప్టెంబర్ 11ప్రభాతవార్త:

అనంత జిల్లా పాస్టర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే బైబిల్ మిషన్ చర్చ 7వ వార్షికోత్సవంకు జిల్లాలోని దైవసేవాకులు,పాస్టర్స్ అందరు విచ్చేసి విజయంతం చేయాలని అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు,అసోసియేషన్ సభ్యులు తెలిపారు.చేశారు. ఈ సందర్భంగా రెడ్డివారి నెహెమ్యా నాగరాజు మాట్లాడుతూ జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం లలిత కళాపరిషత్‌లో బైబిల్ మిషన్ చర్చ్ 7వ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని ఈ వార్షికోత్సవంలో రాయలసీమ బైబిల్ మిషన్ అభిషిక్తులు,మరియు సమైక్య క్రైస్తవ విశ్వాసులు పాల్గొనడం జరుగుతుందని కావున జిల్లాలోని దైవ సేవాకులు,వివిధ చర్చిల పాస్టర్ల అందరు పాల్గొన్ని ఈ వార్షికోత్సవం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రజలకు సక్రమంగా రేషన్ బియ్యం పంపిణీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి

**- కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి**

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కట్టకిం దపల్లి గ్రామంలోని ప్రజలకు సక్రమంగా రేషన్ బియ్యం పంపిణీ చేసే విధంగా జిల్లా,మండల అధికారులు చర్యలు తీసుకుని పేద ప్రజలకు న్యాయం చేయాలని గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని స్టోర్ డీలర్ నాగేంద్రరెడ్డి గత మూడు నెలలుగా ప్రతి నెల స్టోర్‌లో రేషన్ బియ్యం ప్రజలకు రెండు రోజులు మాత్రమే కార్డుదారులకు అరకోరగా వేస్తు మిగిలిన బియ్యం అంత బ్లాక్ మార్కెట్ తరలించి అమ్ముకోవడంతో గ్రామంలో రేషన్ బియ్యం తింటు కూలీ పనులు చేసుకుని జీవనం సాగించే పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడం జరుగుతుందని రేషన్ బియ్యంను కార్డుదారులకు అరకోరగా పంపిణీ చేసి మిగిలిన బియ్య ంను బ్లాక్ మార్కెట్‌కు తరలించి అమ్ముకుంటున్న స్టోర్ డీలర్ నాగేంద్రరెడ్డిపై తగు చర్యలు తీసుకుని వచ్చే నెలలో కార్డుదారులందరికి సక్రమంగా స్టోర్‌లో రేషన్ బియ్యం పంపిణీ చేసే విధంగా జిల్లా,మండల అధికారులు తగు చర్యలు తీసుకుని పేద ప్రజలకు న్యాయం చేయాలని ఆమె అధికారులను కోరారు.


బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి

# నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మోహన్‌కుమార్

అనంతపురం రూరల్,

సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల నూతన తహశీ ల్దార్‌గా మోహన్‌కుమార్‌ను జిల్లా కలెక్టర్ నియ మించడంతో ఆయన బుధవారం బాధ్యతలు స్వీక రించారు. బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ మోహన్ కుమార్‌కు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజ లందరికి అందు బాటులో ఉంటు వివిధ సమస్యలతో కార్యాలయానికి వచ్చే ప్రజల సమ స్యలు తెలుసుకుని ఆ సమస్యలను ఏప్పటీకి అప్పుడు పరిష్కరానికి శక్తి వంచన లేకుండా కృషి చేసి మండల అభివృద్ధికి పాటుపడడం జరుగుతుందన్నారు.


నూతన తహశీల్దా ర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మోహన్‌కుమార్

